# ఓ అమ్మాయి బస్టాండ్




వెద్దరికం...కుర్రికం...
పిక్‌పాకెట్ రికం... రకరకాల రికాలతో విజమైన లౌకిక రాజ్యం లావుంది, బాలానగర్ బస్‌స్టాండ్. ఆగని బస్సుల కోసం పరుగులు...ఆగిన బస్సుల మీద ముష్టి యుద్ధాలు...బస్సు ఎక్కిన వాళ్ళు సీట్ల కోసం అన్వేషణ... సీటు దొరికితే చాలు సెంట్రల్ గవర్నమెంటలో ఉద్యోగం వచ్చినంత రిలీఫ్... యిలాంటివి యిక్కడే కాదు ప్రతి బస్సుస్టాండ్ లోను నిత్యసత్యాలు యిన్ని చిత్ర విచిత్రాలు జరుగుతున్న ఆనంద వర్మ చూపు వాటి మీద లేదు "ఆమె" కోసం వెతుకుతుంది... రోజులానే చూస్తుంది... అదే కోర చూపు... అదే నక్షత్రాలు రాలే నవ్వు... ఆమెను చూస్తునే మన దేశ ఆర్థికాభివృద్ధి నడుస్తున్నంత నెమ్మదిగా...భారంగా... అడుగులేస్తూ ఆమెను దాటి వెళ్ళాడు ఆనంద వర్మ.

ఆమెతో మాట్లాడాలి ఎలా...?

ఆమెతో కలిసి ఈ ప్రపంచం అంతా తిరగాలి... ఎలా ...?

ఈ కలియుగాంతానికి ఆకాశంలో ప్రేమ పక్షుల్లాగా మేమిద్దరమే వుండాలి యిది సాధ్యమా ... ? చెయ్యి కాలటంతో ఉలిక్కిపడి, ఊహా లోకంలో నుండి బయటపడి చేతిలోని సిగరెట్టును ప్రక్కకు విసిరాడు... వర్మ.

రూమ్‌కు వెళ్ళి బట్టలు మార్చుకొని , కుర్చీలో కూలబడి కళ్ళు మూసుకున్నాడు... అదే రూపం అదే నవ్వు కలింగ యుద్ధం అశోకుడ్ని మార్చివేసినట్లు... ఆమె నవ్వూ ఆమె చూపు స్త్రీ స్పర్శ యెరుగని నన్ను పూర్తిగా మార్చి వేశాయి ఎలాగైన ఆమెతో
రేపు సాయంత్రం మాట్లాడాలి.

* * * * * *

ఆ... రేపు...

ఆ... సాయంత్రము...

"ఎక్స్‌క్యూజ్ మి మేడమ్"

"యస్" చిరు మందహాసం

"నా పేరు ఆనందవర్మ... యిక్కడ ఒక ప్రైవేట్ కంపెనీలో టైపిస్టుగా చేస్తున్నాను "తను తాను

పరిచయం చేసుకుంటూ మళ్ళీ సుత్తి మొదలు పెట్టాడు వర్మ

''యిఫ్ యూ డోంట్ మైండ్ మిమ్మల్ని చూసిన దగ్గరనుండి ఆలోచిస్తున్నాను, మిమ్మల్ని ఎక్కడో చూసిన గుర్తు ... యెక్కడ... అని'' ఆలోచిస్తున్నట్లు నటిస్తూ...

''యూ ఆర్ కరక్ట్ వర్మ గారు... నేను కూడా రోజు అదే ఆలోచిస్తున్నాను ... మిమ్మల్ని ఎక్కడో చూసిన గుర్తు''

ఆ మాట విని ఉలిక్కి పడ్డాడు వర్మ నా గురించి రోజు అంటె నాలాగే ఆలోచిస్తుందా ఈ రాజధాని లో

నా గురించి యిలా ఆలోచించి యింత వక్కాని భామ వుందని నేను కలలో కూడా ఊహించలేదు, యేది యేమైన యు ఆర్ ఎ లక్కీ ఫెలో అంటూ తన అంతరాత్మతో తానే మెచ్చుకున్నాడు... వర్మ కాస్త సాహసం చేస్తూ ''ఇంతకీ మీ పేరు''

''చూడండి వర్మ గారు నాకు ఉదయం నుండి తలనొప్పిగా వుంది ... అటుపోయి కాఫీ తాగుతూ మాట్లాడుకుందాం బై ది బై మీకేమైన ఎంగేజ్‌మెంట్స్ వున్నాయా''

''అబ్బె ఎంగేజ్‌మెంట్స్ ఏమిలేవు'' అంటూ సామ్రాట్ వేపు దారి తీసాడు... వర్మ

''నా పేరు కళ్యాణి జీడిమెట్లలో ఒక ప్రైవేట్ కంపెనీలో స్టెనోగా చేస్తున్నాను'' యిలా పిచ్చాపాటి మాట్లాడుకుంటూ హోటల్‌లోకి అడుగు పెట్టారు.

ఖాళీ కప్పు టేబుల్ పైన పెడుతూ ''గాలికంటే వేగమైంది పర్వతం కంటె బరువైంది ఏమిటి''

కళ్యాణి గారు...

''ఏమో బాబు నాకు అంత నాలెడ్జ్ లేదు'' అంది కొంటెగా

వెరీ సింపుల్ ఆ రెండింటి కంటె వేగమైంది బరువైంది పుకారు అదే రూమర్''

'అని మీరెలా చెప్పగలరు' సూటిగా చూస్తూ...

''రోమ్ చక్రివర్తి ఎక్కడో తన అంఃతపురంలో వీణో గిటారో వాయించాడో లేదో గాని ఆ పుకారు విని ప్రజలు మాత్రము అతన్ని వాయించారు''

''అన్ని విషయాలలో ఏమోగాని ఈ విషయంలో మాత్రము కరెక్టు యిక బయలుదేరుదామా''...

ఆమె తన వాదనను మెచ్చుకోవటంతో ఉక్కిరి బిక్కిరై పోయాడు.

బిల్ పే చేసి పదండి...

దారిలో...

'గొర్రె కసాయిని నమ్ముతుందనే సామెత యెంత వరకు నిజం'

'చాలా మటుకు నిజం దానికి ఆలోచించే శక్తి లేదు కాబట్టి అది అలా నమ్ముతుంది'.

'మీ వాదన చాలా తప్పు. దానికి తెలుసు పుట్టేవాడికి చావుతప్పదని అందుకే మేపేవాడు రోజు అటోదెబ్బ యిటోదెబ్బ కొడుతూ వాడు తిట్టే బండబూతులు భరించటం కంటె ఒక్కసారిగా పీక కోసె ఆ కాసాయి వాడే బెటర్ అనుకొని ఆ కసాయి దగ్గరకే వెళ్ళుతుంది, ఆ తెలివైన గొర్రె''

''ఏమో బాబు మీదంత మొండి వాదను'' మళ్ళీ తనదే విజయము?

''యిందులో ఏ సినిమా అబ్బా... 'హీరో' బాగుంటుంది వెళ్దామా'' కోరగా చూస్తూ...

''ఫ్యూర్...ఫ్యూర్'' కౌంటర్ వైపుకు వెళ్ళి రెండు బాల్కానీ టికెట్లు తెచ్చాడు. ప్రక్క ప్రక్కన...పైట గాలి రెపరెపలు...అప్పుడప్పుడు చెయి చెయి రాపిడి... ఆహో ఈరోజు నిదురలేచి ఎవరి ముఖం చూసానో...ఎవరిదో ఎందుకు చూస్తాను నా ముఖమే చూసుకొని వుంటాను...

పిక్చర్ మొదలైంది... నెమ్మదిగా చెయి వేశాడు...నో రెస్పాన్స్... ఎడం కాలుతో... ఆమె కుడికాలు వేళ్ళను గిల్లాడు...నో... ఆమె పాలుకారే బుగ్గలపై గట్టిగా ముద్దు పెట్టుకున్నాడు.

''అబ్బా వూరుకోండి... మోటు సరసం''చిరుకోపంతో ఆ చిరు కోపంతో చిరుత పులిలా మారాడు వర్మ మళ్ళీ... అక్కడే... అదే ముద్దు...

ప్లీజ్ యిక్కడ వద్దు మీ రూముకు వచ్చిన తరువాత... అంతవరకు కాస్త ఓపిక పట్టు''

''రూముకు వెళ్ళదాం పద'' ఆతృతతో

''సినిమా అయిన తరువాత''నిబ్బరంగా.

''పాడు సినిమా... బోరు... కావాలంటే సెకెండ్ షో చూడవచ్చు''

''యిది ఫస్ట్ షో నీ రూమ్‌లో సెకెండ్ షో'' నవ్వుతో పాటు సిగ్గుపడుతూ.. వర్మ నరాల్లో విద్యుత్తు ప్రవాహం...మనస్సులో కుర్రచేష్టల గిలిగిలి... గాలిలో తేలిపోతూ... ఈ రాత్రికి జరిగే ''కార్య''ము గురించి ఊహాలోకంలో విహరిస్తున్నాడు... సినిమా... శుభం... వర్మకు విజయం.

''నేటి యువతరం గురించి మీ అభిప్రాయము'' ఆటోలో కూర్చుని తన చేయి ఆమె తొడల మీద వేస్తూ అన్నాడు. అతని చేయి మీద గీతలు గీస్తూ 'యిది' అంది చిలిపిగా... నేటి యువతరాన్ని చూస్తూంటే నాకు చాలా జాలి వేస్తుంది''

'ఎందుకు' అన్నట్లు ఆమె చూపు

''సెక్స్ పుస్తకాలు చదివి అదేదో పెద్ద సెక్స్ఎడ్యుకేషన్ లా పోజులు పెట్టేవారు... నిజం చెప్పాలంటే వాళ్ళకు ఈ సెక్స్ గురించి అసలు ఏమీ తెలియదని నా అనుమానము.''

'మీకు అన్నీ తెలుసు కాబట్టి నేను మిమ్మల్ని వరించింది''

'ఆటో' యిక్కడే ఆపు దిగి బిల్ పే చేసి రోడ్డు ప్రక్కన వున్న రూములోకి దారి తీసాడు... వర్మ 'ఇదే నా రూము'' తాళం తీసి లోనికి అడుగు పెడుతూ

''రూము చాలా బాగుంది''...స్ట్రైట్ చేసి 'ఉన్నది ఒక్కటే మంచం' కవ్వింపుగా లుంగీ చుట్టుకుంటూ...

''నేటి మనుష్యుల మనస్తత్వాలమీద మీ ఆలోచన ఎలాంటిది''

ఏమో బాబు మీతోవాదించి గెలవలేను...మీరే చెప్పండి'' క్లుప్తంగా

''నాలుగు ఇంగ్లీషు ముక్కలు మాట్లాడితే చాలు వాడ్ని కమెండర్‌గా చూడటం... మాతృభాషలో మాట్లాడే వాడిని చేతకాని వాడిగా చూడటం... ఆ చేతకాని వాడు చేసే అద్భుతాలను చూసి ముక్కు మీద వేలు వేసుకోవటము... నేటి మనుష్యుల మనస్తత్వం'' కాదంటారా... మీరు 'అవును' అన్న దాన్ని నేను 'కాదు' అనటానికి ఒకప్పటి కళ్యాణి కాదు... యిప్పుడు మీ బంధీని... పై దానికి సమాధానము ఆలోచించి రేపు చెపుతా...

''యింత కాలం ఒంటరిగా తపస్సు చేసుకుంటు పడుకునే నాకు నీతో తపోభంగము కలిగింది, కాలం కరిగి పోతుంది... పద'' లైట్లు ఆర్పి సుఖాల అంచులు కోసం మంచం మీదకుజారుకున్నారు ఆ 'ప్రేమ కపోతాలు'.

*　　*　　*　　*

రాత్రి తాను చూసిన స్వర్గసుఖాలను నెమరవేసుకుంటూ... మగతగా కళ్ళు తెరిచాడు వర్మ... ఎదురుగా వున్న గోడగడియారం ఉదయం 10.30 చూపిస్తుంది ... బద్ధకంగా లేచాడు ప్రక్కనున్న కళ్యాణి లేదు... స్నానానికి వెళ్ళి వుంటుంది... అనుకుంటూ అలమారాలో వుండవలసిన తన సూట్‌కేసు మంచం క్రింద పడి వుండటం చూసి కంగారుతో పాటు భయం కూడాచోటు చేసుకుంది...వర్మలో...

తన జీవితం ఫెస్టివల్ అడ్వాన్సుగా తీసుకున్నది మొత్తం రెండువేల ఐదువందలు... తల్లికోసం తీసుకున్న కంచి పట్టుచీర... చెల్లి కోసం తీసుకున్న హెచ్.యం.టి. వాచీ తో పాటు రెండు విమల్ చీరలు... తండ్రి కోసం తీసుకున్న బట్టలు... ఊస్ట్ ... గుమ్మంలో ఒక ఎర్రకాగితం వెక్కిరిస్తు కనపడుతుంది, వణికే చేతుల్తో దాన్ని అందుకొని చదవసాగాడు... పూర్ వర్మ... పిచ్చి వర్మకు...

అజ్ఞానాన్ని విజ్ఞానంగా భావించే మనస్తత్వము నీది... నేటి మనుష్యుల మనస్తత్వాలను గురించి అడిగారు గుర్తుందా

శిక్షలకు కారణం చిన్న తప్పులే... ఉదా. మీరు సినిమాలో నా కుడి కాలు గిల్లారు... గుర్తుందా... అదే నా ఎడమ కాలు గిల్లివున్న, రాత్రి అంత తొందరపడకుండ వున్న నా గురించి మీకు పూర్తిగా తెలిసి వుండేది... ఏమిటో తెలుసా నా ఎడమ కాలుకు కుష్టు వ్యాది మూలంగా అక్కడ స్పర్శ లేదు..యిప్పుడు అర్ధమైవుంటుంది... మీ ప్రశ్నలకు సమాధానములు... వుంటాను...

కళ్యాణి